**విలేకరులు కావలెను**

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్
రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న
పరివర్తన అవాజ్ దినపత్రికలో
పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్,
నియోజకవర్గ ఆర్.సిలు,
మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఉత్సాహం కలిగిన
యువతీ, యువకులు కావలెను.

సీనియర్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.



పరివర్తన
# ఆవాజ్
TGBIL/25/A2214 తెలుగు ఉర్దూ దినపత్రిక
PARIVARTHANA AWAAZ



పేపర్‌లో యాడ్స్ కొరకు
సంప్రదించండి
9704903467
8886183468




కామారెడ్డి - హైదరబాద్ - వరంగల్ - సంగారెడ్డి 13-11-2026 శుక్రవారం సంపుటి:02 సంచిక : 45 రూ॥ 5-00 పేజీలు : 4


# పర్వతగిరి ఎంపీడీఓ సర్వసభ్య సమావేశం పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 12: పర్వతగిరి మండల ప్రజా పరిషత్ (ఎంపీడీఓ) కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే గారు చర్చించారు. ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజాప్రతినిధుల ద్వారా తెలుసుకొని, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు వలు సూచనలుచేశారు.ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సావిత్రి, కల్లెడ పాక్స్ చైర్మెన్ పిన్నింటి అనిల్ రావు, చౌటపల్లి పాక్స్ చైర్మన్ అత్తి కుమారస్వామి,పర్వతగిరి సర్పంచ్ శంకర్,వివిధ గ్రామ సర్పంచులు,మార్కెట్ డైరెక్టర్లు,వార్డు మెంబర్లు, గ్రామశాఖ అధ్యక్షులు,మండల ముఖ్యనాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హన్మకొండ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 12 వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 58వ డివిజన్ టీఎన్జీవోస్ కాలనీ, వడ్డేపల్లిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన దక్షిణ ప్రాకార సాలాహార ప్రతిష్ఠ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా భక్తులకు మరింత ఆహ్లాదకరంగా, ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా దేవాలయాన్ని తీర్చిదిద్దుకోవడం సంతోషకరమన్నారు. ఆలయ కమిటీ సభ్యులు సూచించిన విధంగా ఆలయ ద్వారం వద్ద, వెనుక భాగంలో శంఖు, చక్రాల ప్రతిమలతో సుందరంగా తీర్చిదిద్దితే ఆలయానికి మరింత ప్రత్యేకత చేకూరుతుందని పేర్కొన్నారు.ఆలయ అభివృద్ధికి అవసరమైన పనుల కోసం ఎస్డీఎఫ్ నిధుల నుంచి రూ.10 లక్షలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నిధుల మంజూరుకు అవసరమైన ఆమోద ప్రక్రియను వెంటనే పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.దేవాలయ అభివృద్ధికి ఆలయ కమిటీ చేస్తున్న కృషిని అభినందిస్తూ, భవిష్యత్తులోనూ ఆలయ అభివృద్ధికి తన సహకారం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు, కాలనీ వాసులకు మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నాగరాజు, స్థానిక డివిజన్ అధ్యక్షులు సుధాకర్, నాయకులు నేహాల్, మందల సమ్మయ్య, మేరి, టీఎన్జీవోస్ ప్రతినిధులు ఆకుల రాజేందర్, కారం రవీందర్ రెడ్డి, ఏ. జగన్మోహన్, బి. సోమయ్య, కోలా రాజేష్, పి. వేణుగోపాల్, రాజేష్, శ్యామ్ తదితరులతో కలిసి పాల్గొన్నారు

# నేపాల్ స్వెటర్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 12: హనుమకొండ అశోక జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నేపాల్, టిబెట్‌కు చెందిన స్వెటర్ విక్రయ కేంద్రాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. జీవనోపాధి కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ వ్యాపారాలు నిర్వహిస్తున్న నేపాల్, టిబెట్ ప్రాంతాల వారికి మనమంతా అండగా నిలవాలని అన్నారు. ప్రతి సంవత్సరం వారు ఇక్కడికి వచ్చి స్వెటర్ విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. వారు మన సమాజంలో భాగమై, మనతో కలిసిమెలిసి జీవిస్తున్నారని, వారి జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. స్థానికులుగా వారికి ప్రోత్సాహం అందించడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే వెంట టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్థానిక డివిజన్ అధ్యక్షులు శ్యామ్ నాయకులు తాడిచెట్టి విద్యాసాగర్ నలుబోల సతీష్, కట్ల శ్రీను, తోట రాజకుమార్, బియబాని, కల్లూరి పవన్ తదితరులు ఉన్నారు.

# దీప్తి జీవంజికి ఘన సన్మానం

**తన ప్రతిభతో రికార్డు సృష్టించడం ఎంతో గర్వకారణమని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పేర్కొన్నారు**

**భారతదేశానికి గర్వకారణంగా నిలిచిన దీప్తి జీవంజి**

**అంతర్జాతీయ పోటీల్లోనూ ఇదే స్ఫూర్తితో మరిన్ని పతకాలు సాధించాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



హన్మకొండ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 12 జపాన్‌లో ఇటీవల నిర్వహించిన ఆసియా పారా గేమ్స్--2026లో అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకం సాధించిన తెలంగాణ ముద్దుబిడ్డ, వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన పారా అథ్లెట్ దీప్తి జీవంజిని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఘనంగా సన్మానించి అభినందించారు. హన్మకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దీప్తి జీవంజిని శాలువాలతో సత్కరించి, ఆమె సాధించిన అద్భుత విజయానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జపాన్‌లో జరిగిన ఆసియా పారా గేమ్స్--2026లో మహిళల 400 మీటర్ల టీ20 విభాగంలో దీప్తి జీవంజి కేవలం 56.36 సెకన్లలోనే లక్ష్యాన్ని చేరుకుని స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకోవడంతో పాటు తన ప్రతిభతో రికార్డు సృష్టించడం ఎంతో గర్వకారణమని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు పేర్కొన్నారు. అంతర్జాతీయ క్రీడా వేదికపై తెలంగాణ రాష్ట్రం పేరును మారుమోగించి, భారతదేశానికి గర్వకారణంగా నిలిచిన దీప్తి జీవంజి విజయం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు మాట్లాడుతూ.. క్రీడల్లో విజయం సాధించాలంటే పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధన ఎంతో అవసరమని, ఈ లక్షణాలకు దీప్తి జీవంజి నిలువెత్తు నిదర్శనమని అన్నారు. ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ తన అసాధారణ ప్రతిభతో అంతర్జాతీయ స్థాయికి ఎదిగి స్వర్ణ పతకం సాధించడం అభినందనీయమని తెలిపారు.ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే అసాధ్యమనుకున్న లక్ష్యాలను సైతం సాధించవచ్చని దీప్తి తన విజయంతో నిరూపించారని పేర్కొన్నారు. దీప్తి సాధించిన ఈ విజయం కేవలం ఒక పతకానికే పరిమితం కాదని, ఎందరో యువతీ యువకులకు, ముఖ్యంగా పారా క్రీడాకారులకు కొత్త ఆశలు, ఆత్మవిశ్వాసాన్ని అందించే గొప్ప విజయమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారుల్లోనూ అపారమైన ప్రతిభ దాగి ఉంటుందని, వారికి సరైన ప్రోత్సాహం, శిక్షణ, అవకాశాలు కల్పిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అద్భుత విజయాలు సాధించగలరని తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన దీప్తి జీవంజి అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించడం నియోజకవర్గ ప్రజలందరికీ గర్వకారణమని, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతిభావంతులైన క్రీడాకారులకు ఎల్లప్పుడూ తన ప్రోత్సాహం, సహకారం ఉంటుందని తెలిపారు. అనంతరం దీప్తి జీవంజిని మరోసారి అభినందిస్తూ, రాబోయే అంతర్జాతీయ పోటీల్లోనూ ఇదే స్ఫూర్తితో రాణించి మరిన్ని పతకాలు సాధించాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆకాంక్షించారు.ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి క్రీడాకారిణికి రావాల్సిన బెనిఫిట్స్ అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దీప్తి జీవంజిని తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# మానసిక దివ్యాంగుల సేవ విశ్వమానవ సేవ

## అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 12 మెడికవర్ హాస్పిటల్ హన్మకొండ ఆధ్వర్యంలో హనుమకొండ లోని మల్లికాంబ మనోవికాస కేంద్రం లో మెడికవర్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ అనిల్ క్రిష్ణ జన్మదినోత్సవ వేడుకలు మానసిక దివ్యాంగుల మధ్య నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి హాజరై మాట్లాడుతూ అనిల్ క్రిష్ణ జన్మదినోత్సవము సందర్భంగా 220 మంది పిల్లలకు పండ్లు, కేక్ అందివ్వడం సంతోషముగా ఉందని అలాగే ఉచిత వైద్య శిబిరం నిర్వహించడానికి ముందుకు వచ్చినందుకు అభినందించారు ప్రతి ఒక్కరూ తమ జన్మదినోత్సవాలు, ముఖ్యమైన రోజులు ఇలాంటి పిల్లల మధ్య నిర్వహించుకుంటే పిల్లలకు ఆనందాన్ని పంచినవారు అవుతారని, మానసిక దివ్యాంగుల సేవ విశ్వమానవ సేవ అన్నారు, ఉచిత వైద్య శిబిరాలు కూడా పిల్లల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు , కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ కింద సమాజసేవకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని డాక్టర్ అనితా రెడ్డి పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, ప్రవీణ్, మెడికవర్ హాస్పిటల్స్ వైద్య బృందం, సిబ్బంది మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వహకులు రామలీల, కళ్యాణ్, సదానందం, టీచర్స్, పిల్లలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## పింఛన్ల మంజూరులో టార్గెట్ లేదు.. అర్హతే ప్రామాణికం

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి పరివర్తన ఆవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 12 అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. పింఛన్ల మంజూరుకు ఎలాంటి టార్గెట్ లేదని, నిబంధనల ప్రకారం అర్హులైన వారందరికీ పింఛన్లు అందిస్తామని తెలిపారు. ధర్మసాగర్ మండలంలోని సుష్మిత గార్డెన్స్‌లో నిర్వహించిన చేయూత నూతన పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మసాగర్, రాంపూర్ గ్రామాలకు చెందిన 58 మంది లబ్ధిదారులకు రూ. 19.43 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులు, 27 మంది లబ్ధిదారులకు రూ. 27.03 లక్షల కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. అలాగే తుర్కకాశ గ్రామానికి చెందిన 15 మంది మైనారిటీ లబ్ధిదారులకు రూ. 9 లక్షల విలువైన వివిధ రకాల టూల్ కిట్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య పంపిణీ చేశారు. ధర్మసాగర్ మండలంలో కొత్తగా ఐదు కేటగిరీల కింద మొత్తం 729 మందికి పింఛన్లు మంజూరయ్యాయి. ఇందులో 370 మంది వితంతువులకు రూ. 7,45,920, 209 మంది దివ్యాంగులకు రూ. 8,39,344, 44 మంది ఒంటరి మహిళలకు రూ. 88,704, 102 మంది గీత కార్మికులకు రూ. 2,05,632, నలుగురు చేనేత కార్మికులకు రూ. 8,064 చొప్పున నెలవారీ పింఛన్లు అందనున్నాయి. మొత్తం రూ. 18,87,664 ప్రతి నెలా లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది. అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికులు, దివ్యాంగులు పింఛన్ల కోసం నాలుగైదేళ్లుగా ఎదురుచూస్తున్నారని, వారి సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రభుత్వం ఐదు కేటగిరీల్లో రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 4.50 లక్షల పింఛన్లు మంజూరు చేసిందని, ఇప్పటికే ఉన్న పింఛన్లతో కలిపి సుమారు 45 లక్షల మందికి ఏటా రూ. 12 వేల కోట్లతో పింఛన్లు అందిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో ఇంకా అర్హులు ఎవరైనా మిగిలిపోతే సర్పంచులు, ఎంపీడీవోలు గుర్తించి దరఖాస్తులు చేయించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు కళ్లముందే కనిపిస్తున్నా కొందరు రాజకీయ అక్కసుతో విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి మండిపడ్డారు. అధికారం కోల్పోయామన్న అసహనంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని విమర్శించారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో పేదలకు ఆశ చూపిన వారు ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుంటే జీర్ణించుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. గ్రామాల్లోకి వెళ్లి సన్నబియ్యం, ఉచిత విద్యుత్, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పింఛన్ల అమలును పరిశీలించాలని సూచించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రాజకీయ ఉనికి కోసం అబద్ధపు ప్రచారాలు చేసే ప్రతిపక్షాలకు ప్రజలే సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధికి గత మూడేళ్లలో సుమారు రూ. 1,600 కోట్ల నిధులు తీసుకొచ్చినట్లు కడియం శ్రీహరి తెలిపారు. అండర్‌గ్రౌండ్ ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ కార్యాలయ సముదాయం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌తో పాటు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. రానున్న రెండేళ్లలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలబెట్టడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాల ద్వారా మహిళలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ చారిత్రక పాత్ర ఉందని, రాజీవ్‌గాంధీ ఆశయాలకు అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు చట్టబద్ధత కల్పించారని గుర్తుచేశారు. మహిళలకు సర్పంచులుగా అవకాశాలు వచ్చినప్పుడు వారి భర్తలు వారినే స్వతంత్రంగా బాధ్యతలు నిర్వహించేలా ప్రోత్సహించాలని సూచించారు. బీఆర్ఎస్ కుటుంబంలోని పరిణామాలను ప్రస్తావిస్తూ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఘాటుగా స్పందించారు. సొంత కుటుంబానికి చెందిన మహిళే బయటకు వచ్చి తమ కుటుంబంలోని వ్యక్తులపై, రాష్ట్రాన్ని దోచుకున్నారంటూ ఆరోపణలు చేస్తున్న పరిస్థితిని ప్రజలు గమనించాలని అన్నారు. ఇంటి విషయాలను సాధారణంగా బయటపెట్టని మహిళే ఇంతలా మాట్లాడుతోందంటే ఆమె ఆవేదనను అర్థం చేసుకోవాలని వ్యాఖ్యానించారు. మరోవైపు సోషల్ మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ చేస్తున్న ప్రతికూల ప్రచారాన్ని కాంగ్రెస్ శ్రేణులు తిప్పికొట్టాలని, గ్రామగ్రామాన ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరిరక్షణకు, ఎస్సీ, ఎస్టీ, మహిళలు, మైనారిటీల హక్కుల రక్షణకు లౌకిక శక్తులను బలోపేతం చేయాలని, మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్న సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో శేషాద్రి, హనుమకొండ డీఆర్‌డీవో శ్రీనివాస్, తహసీల్దార్ భావ్ సింగ్, ఎంపీడీవో అనిల్ కుమార్, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, పింఛన్ల లబ్ధిదారులు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం సహాయనిధి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ పదో వార్షిక మహాసభ ఘనంగా నిర్వహణ

## నిషాన్-ఎ-సహాఫత్' అవార్డులతో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఆరుగురు సీనియర్ జర్నలిస్టులకు సత్కారం -- ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ చేతుల మీదుగా పురస్కారాల ప్రదానం



వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన ఆవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 12 తెలంగాణలో ఉర్దూ జర్నలిజం అభివృద్ధికి, జర్నలిస్టుల సంక్షేమానికి, పాత్రికేయ రంగంలో విశేష సేవలందించిన జర్నలిస్టుల సేవలను గుర్తించి గౌరవించే లక్ష్యంతో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో పదో వార్షిక మహాసభతో పాటు ప్రతిష్ఠాత్మక 'నిషాన్-ఎ-సహాఫత్ అవార్డుల' ప్రదానోత్సవ కార్యక్రమం హైదరాబాద్‌లోని వెట్స్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన జర్నలిస్టులు, యూనియన్ నాయకులు, ప్రతినిధులు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ తరఫున వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కన్వీనర్ మిర్జా ఫతహుల్లా బేగ్ రియాజ్ నాయకత్వంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన జర్నలిస్టుల ప్రతినిధి బృందం పాల్గొంది. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఆరుగురు సీనియర్ జర్నలిస్టులకు పాత్రికేయ రంగంలో వారు అందించిన సుదీర్ఘ సేవలు, వృత్తిపట్ల అంకితభావం, ఉర్దూ జర్నలిజం అభివృద్ధికి చేసిన విశేష కృషిని గుర్తిస్తూ ప్రతిష్ఠాత్మక 'నిషాన్-ఎ-సహాఫత్ అవార్డులతో' సత్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన నాంపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ మాజిద్ హుస్సేన్ తన చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేశారు. అవార్డులు అందుకున్న వారిలో మహమ్మద్ హుస్సేన్ పాషా, సయ్యద్ సాదిక్ హుస్సేన్, షేక్ అక్రమ్, మహమ్మద్ జమాల్ షరీఫ్, మహమ్మద్ అబ్దుల్ రజాక్ అక్రమ్, మహమ్మద్ ఫిరోజ్ బాబా ఉన్నారు. ఈ సందర్భంగా వారి పాత్రికేయ సేవలను ప్రముఖులు కొనియాడుతూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అత్తర్ మొయినుద్దీన్, అధ్యక్షుడు డాక్టర్ షుజాఉద్దీన్ ఇఫ్తిఖారీ, రాష్ట్ర వ్యవస్థాపక సంరక్షకుడు డాక్టర్ సాజిద్ మిరాజ్‌తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ నాయకులు, బాధ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ సీనియర్ నాయకులు, పెద్దలు అవార్డులు అందుకున్న జర్నలిస్టులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ వారి సేవలను ప్రశంసించారు. జర్నలిజం అనేది కేవలం వృత్తి మాత్రమే కాకుండా సమాజం పట్ల నిర్వహించాల్సిన కీలకమైన బాధ్యత అని పేర్కొన్నారు. పాత్రికేయులు నిష్పక్షపాతంగా, నిజాయితీతో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాలని, ప్రజల గొంతుకగా నిలవాలని సూచించారు. అనుభవజ్ఞులైన సీనియర్ జర్నలిస్టుల మార్గదర్శకత్వం యువ పాత్రికేయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, వారి అనుభవాలు కొత్త తరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని యూనియన్ పెద్దలు పేర్కొన్నారు. అవార్డులు అందుకున్న జర్నలిస్టులు భవిష్యత్తులోనూ ఇదే అంకితభావం, పట్టుదలతో పాత్రికేయ రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అవార్డులు అందుకున్న జర్నలిస్టులు ఈ సందర్భంగా తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, అధ్యక్షుడు, రాష్ట్ర వ్యవస్థాపక సంరక్షకుడు, యూనియన్ నాయకులు, బాధ్యులు, నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తమకు లభించిన ఈ గౌరవం పాత్రికేయ జీవితంలో ఎంతో గర్వకారణమైన సందర్భమని, తమ సేవలకు లభించిన గుర్తింపుగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ అవార్డు భవిష్యత్తులో మరింత బాధ్యతతో, ఉత్సాహంతో పాత్రికేయ విధులు నిర్వహించేందుకు ప్రేరణనిస్తుందని తెలిపారు. ఉర్దూ జర్నలిజం అభివృద్ధికి, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, ప్రజా సమస్యలను సమర్థవంతంగా వెలుగులోకి తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. ఉర్దూ జర్నలిజానికి విశేష సేవలందించిన పాత్రికేయులను గుర్తించి గౌరవించడంతో పాటు జర్నలిస్టుల మధ్య ఐక్యత, సోదరభావం, పరస్పర సహకారాన్ని పెంపొందించే దిశగా ఈ పదో వార్షిక మహాసభ, నిషాన్-ఎ-సహాఫత్ అవార్డుల ప్రదానోత్సవం ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచింది అని అన్నారు.

# ఉర్దూ జర్నలిజానికి విశేష సేవలు.. మిర్జా ఫతావుల్లా బేగ్ రియాజ్‌కు 'నిషాన్-ఎ-సహాఫత్' పురస్కారం

## ఉర్దూ జర్నలిస్టుల ఐక్యత, హక్కుల సాధనకు చేస్తున్న కృషికి గుర్తింపు -- ఫహీం ఖురేషీ చేతుల మీదుగా అవార్డు ప్రదానం



హైదరాబాద్ పరివర్తన ఆవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 12 ఉర్దూ జర్నలిజం అభివృద్ధికి, జర్నలిస్టుల సంక్షేమానికి విశేష సేవలందిస్తున్న మిర్జా ఫతావుల్లా బేగ్ రియాజ్ ప్రతిష్ఠాత్మక 'నిషాన్-ఎ-సహాఫత్' పురస్కారానికి ఎంపికయ్యారు. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని విట్స్ గార్డెన్‌లో నిర్వహించిన యూనియన్ పదో సర్వసభ్య సమావేశం, అవార్డుల ప్రదానోత్సవంలో ఆయనకు ఈ పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ (టి ఎం ఆర్ ఇ ఐ ఎస్) చైర్మన్ ఫహీం ఖురేషీ చేతుల మీదుగా మిర్జా ఫతహుల్లా బేగ్ రియాజ్ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అతర్ మొయిన్, అధ్యక్షుడు డాక్టర్ షుజాఉద్దీన్ ఇఫ్తిఖారీ, రాష్ట్ర వ్యవస్థాపక పోషకులు డాక్టర్ సాజిద్ మెరాజ్‌తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ప్రస్తుతం వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల యూనియన్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న రియాజ్.. ఉర్దూ జర్నలిస్టులను ఏకతాటిపైకి తీసుకురావడంతో పాటు వారి వృత్తిపరమైన సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ఉర్దూ జర్నలిజం బలోపేతానికి, జర్నలిస్టుల ఐక్యతకు ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారంతో గౌరవించారు. అవార్డు స్వీకరించిన అనంతరం మిర్జా ఫతావుల్లా బేగ్ రియాజ్ మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి ప్రతిష్ఠాత్మక పురస్కారంతో సత్కరించిన యూనియన్ నాయకులు, సభ్యులు, నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ ఉర్దూ జర్నలిజం అభివృద్ధికి, జర్నలిస్టుల ఐక్యతకు, వారి హక్కుల సాధనకు అంకితభావంతో కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు, యూనియన్ ప్రతినిధులు మిర్జా ఫతావుల్లా బేగ్ రియాజ్‌కు అభినందనలు తెలిపారు

# గోపన్నపల్లిలో మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన ఆవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 12 పర్వతగిరి మండలం గోపన్నపల్లి గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు భూమిపూజ నిర్వహించి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... మహిళా సంఘాలు గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక స్వావలంబనకు, సామాజిక అభివృద్ధికి కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగడంతో పాటు కుటుంబ, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. మహిళా సంఘాలకు సొంత భవనం అందుబాటులోకి రావడం ద్వారా సంఘాల సమావేశాలు నిర్వహించుకోవడానికి, వివిధ ప్రభుత్వ పథకాలపై అవగాహన పొందడానికి, మహిళలు తమ సమస్యలను చర్చించుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. మహిళల సంక్షేమం, సాధికారతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. గోపన్నపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సావిత్రి, సర్పంచ్ నాంపల్లి విజయ అశోక్, కల్లెడ పాక్స్ చైర్మన్ పిన్నింటి అనిల్ రావు, చౌటపల్లి పాక్స్ చైర్మన్ అత్తి కుమారస్వామి, గ్రామశాఖ అధ్యక్షులు నాగరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థినుల ఆరోగ్యం, పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన ఆవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 12 వరంగల్ ఉర్సులోని మహాత్మా జ్యోతిరావు ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు అందిస్తున్న ఆరోగ్య సంరక్షణ సేవలు, పౌష్టికాహారం నాణ్యత తీరును పరిశీలించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి, వారికి అందిస్తున్న ఆహారం, వసతి సౌకర్యాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం ఎంతో అవసరమని, ఆహారం అందించే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థినులతో కలెక్టర్ ముచ్చటిస్తూ చలికాలంలో ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. చలి నుంచి రక్షణ పొందేందుకు తగిన వెచ్చని దుస్తులు ధరించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గురుకులంలో ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఎదురైతే వాటిని తన దృష్టికి తీసుకువచ్చేందుకు ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్స్ ద్వారా తెలియజేయాలనివిద్యార్థినులకు సూచించారు. విద్యార్థినులు ఎలాంటి సంకోచం లేకుండా తమ సమస్యలను తెలియజేయాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పర్యటనలో బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత రెడ్డి ,ప్రిన్సిపాల్ అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా స్కూల్ భవన నిర్మాణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన ఆవాసజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 12 వరంగల్ మండలం కొత్తపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా స్కూల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల భవన నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని, నిర్దేశిత ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా మౌలిక వసతులు కల్పించే లక్ష్యంతో చేపడుతున్న యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా నాణ్యతతో కూడిన యంగ్ ఇండియా స్కూల్ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భనలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత రెడ్డి, సంబంధిత టీఎస్ఎంఐడీసీ ఇంజనీర్లు ఇ ఇ అరుణ్ కుమార్,డి ఇ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తడి నేలల సరిహద్దులను భౌతికంగా గుర్తించాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ జిల్లా ప్రతిని ధి భరతనావాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 12 జిల్లాలోని చిత్తడి నేలల (వెట్‌ల్యాండ్స్) సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ వాటి సరిహద్దులను కేవలం రికార్డులకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో భౌతికంగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో



నిర్వహించిన జిల్లా స్థాయి చిత్తడి నేలల కమిటీ సమావేశంలో జిల్లా అటవీ అధికారి నిఖిత తో కలిసి చిత్తడి నేలల గుర్తింపు, సరిహద్దుల నిర్ధారణ, నోటిఫికేషన్ ప్రక్రియపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ సుప్రీంకోర్టు ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులు, ప్రభుత్వ మెమోకు అనుగుణంగా జిల్లాలోని చిత్తడి నేలల సరిహద్దులను భౌతికంగా నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు. స్పేస్ అప్లికేషన్ సెంటర్ (SAC) అట్లాస్ ద్వారా గుర్తించిన చిత్తడి నేలలు, నీటి వనరులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి హద్దులను స్పష్టంగా గుర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి నిఖిత జిల్లాలోని చిత్తడి నేలల ప్రస్తుత స్థితిగతులు, సరిహద్దుల నిర్ధారణ ప్రక్రియలో సాధించిన పురోగతిని వివరించారు. TRAC ద్వారా గుర్తించిన మొత్తం 433 చిత్తడి నేలల్లో 340 చిత్తడి నేలలు వరంగల్ జిల్లా పరిధిలో ఉన్నాయని తెలిపారు. వీటిలో 292 చిత్తడి నేలలకు సంబంధించిన KML ఫైళ్లను రూపొందించి వెట్‌ల్యాండ్స్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసినట్లు, నాలుగు చిత్తడి నేలల సరిహద్దుల నిర్ధారణ పూర్తయినట్లు వివరించారు. అదేవిధంగా రెండు చిత్తడి నేలల నోటిఫికేషన్ కోసం ముసాయిదా ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. సరిహద్దుల నిర్ధారణలో ఎదురవుతున్న సమస్యలు, జాప్యానికి గల కారణాలపై సమగ్ర నివేదిక అందించాలని కలెక్టర్ నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. TRAC ద్వారా గుర్తించిన అన్ని చిత్తడి నేలలకు సంబంధించి క్షేత్రస్థాయిలో భౌతిక సరిహద్దుల నిర్ధారణ చేపట్టేందుకు నీటిపారుదల, రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ (SLR) శాఖల అధికారులు సమన్వయంతో రెండు రోజుల్లోగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని స్పష్టం చేశారు. అలాగే వెట్‌ల్యాండ్స్ (సంరక్షణ మరియు నిర్వహణ) నియమాలు--2017 ప్రకారం చిత్తడి నేలల నోటిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు. చిత్తడి నేలలు, నీటి వనరుల పరిరక్షణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి నిఖిల, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్,అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, వరంగల్ ఆర్డీవో సుమ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, నీటిపారుదల అధికారులు సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపిడిపోలు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భూ రీసర్వే పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన ఆవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 12: జిల్లాలో భూభారతి, భూ రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో భూభారతి, భూ రీసర్వే పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని సంబధిత అధికారులతో గ్రామాల వారీగా పనుల స్థితిగతులను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూ రీసర్వే చేపట్టాల్సిన 70 గ్రామాల్లో నిర్దేశిత గడువులోగా సర్వే ప్రక్రియను పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇందుకోసం గ్రామాల వారీగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకుని, నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆదేశించారు. రీసర్వే ప్రక్రియకు అవసరమైన సాంకేతిక వనరులు తదితర పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రీసర్వే నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. భూ రికార్డుల ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకంగా



పనులు నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సుమ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, సంబంధిత మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండలోని గిరిజన సంక్షేమ బాలికలు,బాలుర కళాశాలను వసతి గృహానుసందర్శించిన, కలెక్టర్ డాక్టర్ సత్య శారద





వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 12: నెక్కొండలోని గిరిజన సంక్షేమ బాల బాలికల కళాశాల వసతి గృహాలను గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థినులకు అందిస్తున్న ఆరోగ్య సంరక్షణ సేవలు, పౌష్టికాహారం నాణ్యత, వసతి సౌకర్యాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి, వారికి అందిస్తున్న ఆహారం, ఇతర సౌకర్యాల గురించి వారి మాటల్లో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం ఎంతో అవసరమని, వారికి నాణ్యమైన ఆహారం అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. వసతి గృహాల్లో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థినులతో కలెక్టర్ ముచ్చటించి వారి సమస్యలు, సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. చలికాలంలో ఆరోగ్య పరిరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చలి నుంచి రక్షణ పొందేందుకు వెచ్చని దుస్తులు ధరించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థిని విద్యార్థినులకు సూచించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ కళాశాల వసతి గృహాల్లోని విద్యార్థినులకు జిల్లా కలెక్టర్ 50 దుప్పట్లను (బ్లాంకెట్లు) పంపిణీ చేశారు. ఈ పర్యటనలో బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత రెడ్డి, డీటీడీఓ నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు జలసిరి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

## వీబీ--జీ రామ్ జీ పథకం కింద గ్రామాల్లో ఉపాధి పనుల కల్పనకు ప్రత్యేక కార్యాచరణ

## ప్రతి గ్రామపంచాయతీలో కనీసం 100 మంది కూలీలకు పని కల్పించేలా ప్రణాళికలు



వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దిన పత్రిక నవంబర్ 12: వీబీ--జీ రామ్ జీ పథకం కింద జిల్లాలో ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టి, ఎల్ నినో ప్రభావం వల్ల తలెత్తే పరిస్థితులను ఎదుర్కొనేందుకు జలసిరి పనులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులనుఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 11 మండలాల్లో ప్రతిరోజూ 125 రోజుల పని దినాలు కల్పించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో కనీసం 100 మంది కూలీలకు తగ్గకుండా ఉపాధి పనులు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ పనులను పెద్ద ఎత్తున చేపట్టాలని తెలిపారు. గ్రామాల వారీగా కూలీలను సమీకరించి, పనులకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్స్ (వ్యవసాయ కుంటలు), వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, పంట కుంటలు, పశువుల దాహార్తి తీర్చేందుకు నీటి తొట్టెల నిర్మాణం, తదితర నీటి సంరక్షణ పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని సూచించారు. ఈ పనుల ద్వారా వర్షపు నీటిని ఒడిసిపట్టడంతో పాటు భూగర్భ జలమట్టం పెంపునకు, భవిష్యత్తులో నీటి కొరతను నివారించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు నిరంతరం ఉపాధి కల్పిస్తూ, అదే సమయంలో నీటి వనరుల అభివృద్ధికి దోహదపడే పనులను చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఆర్డీవో నాగపద్మజ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సుమ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, వివిధ మండలాల తహసీల్దార్లు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# గోపన్నపల్లి గ్రామంలో మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 12 పర్వతగిరి మండలం గోపన్నపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని అనిల్ కుమార్తె నందిని ఇటీవల మృతి చెందడం పట్ల వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గోపన్నపల్లి గ్రామంలోని బోయిని అనిల్ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు , నందిని చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నందిని మృతి పట్ల తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సావిత్రి, కల్లెడ పాక్స్ చైర్మెన్ పిన్నింటి అనిల్, చౌటపల్లి పాక్స్ చైర్మన్ అత్తి కుమారస్వామి, గ్రామ సర్పంచ్ నాంపల్లి విజయ అశోక్, గ్రామశాఖ అధ్యక్షులు నాగరాజు,మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా మహిళా సంఘాల భవనాల నిర్మాణాలను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలి

### పాఠశాలల ప్రహరీ గోడలు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

### గ్రామాల్లో తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి

### స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి






జనగామ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 12 జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మహిళా సంఘాల భవనాల నిర్మాణాలను నిర్దేశించిన వ్యవధిలోగా పూర్తి చేయడంతో పాటు, పాఠశాలల ప్రహరీ గోడలు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల వారీగా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, గృహ నిర్మాణం, విద్యుత్, మిషన్ భగీరథ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శాఖల వారీగా మంజూరైన పనులు, ప్రారంభమైన పనులు, పూర్తయిన పనులు, వివిధ దశల్లో పురోగతిలో ఉన్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహ నిర్మాణ శాఖకు సంబంధించి నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ప్రత్యేకంగా సమీక్షించారు. జిల్లాలో గృహ నిర్మాణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని, ఇదే వేగాన్ని కొనసాగిస్తూ లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకునేలా అధికారులు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. మంజూరైన ఇళ్లలో ఇప్పటికే గ్రౌండింగ్ అయినవి, నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నవి, ఇంకా ప్రారంభం కాని ఇళ్ల వివరాలను పరిశీలించి, ప్రతి లబ్ధిదారుడి నిర్మాణ పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.రెండవ విడత గృహ నిర్మాణాలకు సంబంధించి ప్రతిపాదనలు, మంజూర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా సంఘాల భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలి..మహిళా సంఘాలకు శాశ్వత భవనాలు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వారి కార్యకలాపాలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. మహిళా సంఘాల భవనాల నిర్మాణాలను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసి, వాటిని సంఘాలకు వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.గ్రామాల్లో తాగునీటి సరఫరాకు ప్రత్యేక కార్యాచరణ..మిషన్ భగీరథ ద్వారా గ్రామాలకు అందుతున్న తాగునీటి సరఫరాపై సమీక్ష సందర్భంగా పలు కీలక సూచనలు చేశారు. ప్రతి గ్రామంలోని జనాభా ప్రాతిపదికన తాగునీటి అవసరాలను అంచనా వేసి, అందుకు అనుగుణంగా నీటి సరఫరా జరిగేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న ఓహెచ్ఎస్ఆర్ (గ్నూ=) ట్యాంకుల సామర్థ్యం, ప్రస్తుత పరిస్థితి, నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రమాదకర స్థితిలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులను గుర్తించి, అవసరమైన వాటిని తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. కొత్త నివాస ప్రాంతాలకు అనుగుణంగా పైపులైన్ల సామర్థ్యాన్ని పెంచడంతో పాటు నెట్‌వర్క్ విస్తరణ చేపట్టాలని తెలిపారు.సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణ సమయంలో దెబ్బతిన్న నీటి సరఫరా పైపులైన్లను గుర్తించి, పునరుద్ధరించాలని సూచించారు. ఓవర్ హెడ్ ట్యాంకులకు అవసరమైన సాంకేతిక సదుపాయాలు, టెర్మినల్స్ సక్రమంగా ఉండేలా చూడాలని, ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రపరచి, బ్లీచింగ్, తదితర పద్ధతుల ద్వారా నీటి పరిశుభ్రతను కాపాడాలని ఆదేశించారు.గ్రామాల్లో రోజువారీగా తాగునీటి సరఫరా జరిగేలా చూడాలని, ఏ ఒక్క గ్రామంలోనూ నీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని తెలిపారు. విద్యుత్, ఇతర అభివృద్ధి పనులపై సూచనలు.. విద్యుత్ శాఖకు సంబంధించి నియోజకవర్గంలోని సబ్ స్టేషన్ల పనులు, విద్యుత్ సరఫరా సమస్యలు, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సమీక్షించారు. సబ్ స్టేషన్లకు సంబంధించిన పనులను వేగవంతం చేసి, ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, తమ పరిధిలోని అభివృద్ధి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడంలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని ఆదేశించారు. అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని సూచించారు.పాఠశాలల ప్రహరీ గోడలు, అంగన్‌వాడీ భవనాలకు ప్రాధాన్యత..ఈ సమీక్ష సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, జెడ్పీ సీఈవో బాలరామ రావు, ఘన్‌పూర్ (స్టేషన్) మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ శ్రీకాంత్, ఇతర సంబంధిత శాఖల అధికారులు, ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల ఎస్ఈలు, డీఈలు, ఈఈలు, జేఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువు లోపు అభివృద్ధి పనుల నిర్మాణాలను పూర్తి చేయాలి

### ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్ష



పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నిజామాబాద్, నవంబర్ 12 : బోధన్ పట్టణ అభివృద్ధి పనులపై ఆర్డీఓ కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి గురువారం కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు ఉద్దేశించిన పనుల ప్రగతిని, అమృత్ పథకం, టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపడుతున్న పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మరింత మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు ఉద్దేశించిన అభివృద్ధి పనులను వేగంగా చేపట్టాలని, నిర్దేశిత గడువు లోపు నాణ్యతతో పూర్తి చేసేలా నిశిత పర్యవేక్షణ జరపాలని ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. తాగునీటి సరఫరా పనులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పైప్ లైన్ల మరమ్మతులు, లీకేజీలను అరికట్టడం, ట్యాంకుల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని అన్నారు. బోధన్ మున్సిపల్ పట్టణం పరిధిలో కుళాయిల ద్వారా రోజు విడిచి రోజు నీటిని అందిస్తున్నందున నీటి సరఫరా సమయాన్ని గంట పాటు కొనసాగించాలని సూచించారు. రానున్న రోజుల్లో నీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అవసరమైతే వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకుని నీటి సరఫరా చేసేందుకు వీలుగా ప్రైవేటు బోర్లను గుర్తించాలన్నారు. బోధన్ మున్సిపల్ కార్యాలయ నూతన భవన సముదాయం నిర్మాణానికి టెండర్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. డంపింగ్ యార్డు నిర్వహణ, బయో మైనింగ్ సక్రమంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి, ఇతర ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులను మైల్ స్టోన్ ప్రకారం జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులను కూడా వేగంగా పూర్తి చేయాలని, ప్రతి స్కూల్లో.తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉండాలన్నారు. సమీక్షా సమావేశంలో బోధన్ మున్సిపల్ చైర్మన్ పద్మా శరత్ రెడ్డి, అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్డీఓ విజయ కుమారి, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, ఆర్ అండ్ బీ ఎస్.ఈ అజ్మీరా రాము, పంచాయతీరాజ్, పబ్లిక్ హెల్త్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భూముల రీసర్వేను వేగవంతం చేయాలి కలెక్టర్ ఇలా త్రిపాఠి


### మాదాపూర్, వెల్గటూర్ లో రీసర్వే ప్రక్రియ పరిశీలన




పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నిజామాబాద్, నవంబర్ 12 : రైతులు, భూ యజమానుల ప్రయోజనార్థం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. జక్రాన్పల్లి మండలం మాదాపూర్, మెండోరా మండలం వెల్గటూర్ లో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం అదనపు కలెక్టర్ రాజాగౌడ్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, రోవర్ సహాయంతో సర్వే నిర్వహిస్తున్న తీరును క్షుణ్ణంగా పరిశీలిస్తూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పక్కాగా పాటిస్తూ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా సర్వే నిర్వహించాలని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులు, పట్టాదార్లకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ప్రతిరోజు సగటున 30 ఎకరాల చొప్పున సర్వేను నిర్వహిస్తూ, వేగవంతంగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే, తమ దృష్టికి తేవాలన్నారు. రీ సర్వే వేగవంతానికి అదనంగా అవసరమైన రోవర్ యంత్రాలను సమకూరుస్తామని అన్నారు. రీ సర్వే ప్రక్రియ నిర్వహణలో అలసత్వానికి తావిస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని, నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.సర్వే చేపట్టే ముందు సంబంధిత రైతులకు తప్పనిసరిగా ముందస్తు సమాచారం అందించి, వారి సమక్షంలో సర్వే నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. భూమి హద్దుల వివరాల నమోదులో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామ హద్దు, ప్రభుత్వ భూమి, పట్టా భూములకు సంబంధించిన పూర్తి వివరాలు రీసర్వే ఆధారంగా పక్కాగా నమోదు చేయాలన్నారు. సర్వే అనంతరం గ్రామ సభలు నిర్వహిస్తూ, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే వారి నుండి దరఖాస్తులు స్వీకరించి వేగంగా పరిష్కరించాలన్నారు. రీసర్వే విషయంలో రైతులకు, భూ యజమానులకు ఏవైనా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రెవెన్యూ అధికారులు, రైతులు ఉన్నారు.

## కృష్ణాజివాడిలో జాతీయ దేవాలయ ప్రవేశ దినోత్సవం ఘనంగా నిర్వహణ

### దేవుడు అందరివాడు దేవాలయం అందరిది తుమ్మ రామచంద్రం అన్నారు.





కామారెడ్డి జిల్లా తాడ్వాయి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 12: కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం కృష్ణాజివాడి గ్రామంలో సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో జాతీయ దేవాలయ ప్రవేశ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని కులాల ప్రజలు కలిసికట్టుగా దేవాలయంలోకి ప్రవేశించి శివునికి అభిషేకం చేశారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వేదిక కామారెడ్డి జిల్లా అధ్యక్షులు తుమ్మ రామచంద్రం మాట్లాడుతూ 1936 నవంబర్ 12న అప్పటి ట్రావెన్‌కోర్ సంస్థాన మహారాజు శ్రీ చితిర తిరునాళ్ బలరామ వర్మ దేవాలయ ప్రవేశ ప్రకటన జారీ చేశారని తెలిపారు. దీని ద్వారా సంస్థానంలోని హిందూ దేవాలయాల్లో కులభేదాలు లేకుండా అందరికీ ప్రవేశం కల్పించాలని తెలిపారు.భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమానత్వపు హక్కును కల్పించిందని, ఆర్టికల్ 17 అంటరానితనాన్ని నిషేధించిందని, హిందూ మత సంస్థలను అన్ని వర్గాలకు తెరిచేలా చట్టాలు చేసే అధికారాన్ని ప్రభుత్వానికి ఇచ్చిందని తెలిపారు. దేవాలయం భగవంతుని దర్శనం కోసం ఏర్పడిన పవిత్ర స్థలమని, ఆ అవకాశం ప్రతి ఒక్కరికీ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు గ్రామ ప్రజలు అందరూ అన్ని కులాలకు సంబంధించిన ప్రజలు పాల్గొన్నారు.

